RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 105 Vol: 105 | మే 07 గురువారం 2026 May 07 Wednesday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సిఎం 2

# ఇదేమి కక్కుర్తి భాస్కరా..!

**రూ.7 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బోధన్ ఎస్సై**

**ఆయన ఓ ఎస్సై నెలవారీ వేతనం రూ.లక్షకు పైమాటే. ఇది చాలదంటూ రూ.7 వేల కోసం కక్కుర్తి పడ్డాడు. చివరికి ఏసీబీకి చిక్కాడు. తప్పు చేసిన వారిని కటకటాల్లో వేయాల్సిన అతగాడే.. చివరికి జైలు పాలయ్యాడు. ఈ ఘటన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బోధన్ పట్టణంలో పోలీస్ శాఖలో తీవ్రంగా చర్చనీయాంశంగా మారింది.**



బోధన్ : మే 06 జన సంఘర్షణ

బోధన్ టౌన్ ఎస్సై భాస్కరాచారి లంచం తీసు కుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యక్తి పేరును ఎఫ్ ఐఆర్ లో నమోదు చేయకుండా ఉండడానికి ఎస్సై రూ.10 వేలు డిమాండ్ చేశాడు. అనంతరం బాధితుడితో రూ.7. వేలకు ఒప్పందం కుదురుకున్నాడు. సదరు బాధితుడి బంధువు ఈ విషయమై ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. తీరా.. స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదుదారు. బుధవారం ఉదయం లంచం ఇస్తుండగా ఏసీబీ అధికా రులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో సోదాలు చేశారు. కేసు నమోదు చేసి ఎస్సైని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ అధికారి తెలిపారు.

**గతంలో పలువురు ఎస్సైలు**

ఉమ్మడి జిల్లాలో గతంలో పలువురు ఎస్సైలు ఏసీబీకి చిక్కారు. 2024 నవంబర్లో.. ఓ కేసులో స్టేషన్ బెయిల్ కోసం రూ.20వేలు లంచం తీసుకుంటూ వర్ని ఎస్సై కృష్ణకుమార్ అడ్డంగా దొరికిపోయాడు. 2024 నవంబర్ లో లింగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. 2026 ఏప్రిల్ నెల లో బిచ్కుంద సీఐ సత్యనారాయణ ఏసీబీ అధికారులకు దొరికాడు.

కాగా... ఎస్సై భాస్కరా చారి నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలుచోట్ల పనిచేశారు. ముప్కాల్లో అనంతరం నగరంలోని మూడో టౌన్లో విధులు నిర్వర్తించారు. అనంతరం బదిలీపై వేరే జిల్లాకు వెళ్లారు. తాజాగా బదిలీపై కమిషనరేట్ కు వచ్చి.. బోధన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా ఉన్నారు. అయితే ఆది నుంచి ఆయన ఎక్కడ పనిచేసినా అవినీతి ఆరోపణలు బలంగా వినిపించాయి.

**వరుస దాడులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ దూకుడు పెంచింది. ఉమ్మడి జిల్లాలోనూ దాడులు కొనసాగిస్తోంది. దీంతో అవినీతి అధికారులు ఏసీబీకి చిక్కుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీవో ఆఫీసుల్లో ఇటీవల సోదాలు చేశారు. గతంలో ఆర్టీవో చెకోపోస్టులపై దాడులు చేశారు. అనంతరం ప్రభుత్వం వాటిని ఎత్తేసింది. ఇటీవల కామారెడ్డి మున్సిపల్ కార్యా లయంలో అధికారులు సోదాలు చేశారు. ఏసీబీ దూకుడు పెంచడంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఒకవైపు కొందరు. అధికారులు భయపడుతుండగా.. మరికొందరు. విచ్చలవిడిగా లంచాలు తీసుకుంటూ పాల్పడుతూ ఏసీబీకి పట్టుబడుతుండడం గమనార్హం.

# వాయిదాకు సుప్రీంకోర్టు నిరాకరణ

**సీఈసీ నియామక కమిటీలో సీజేఐ తొలగింపుపై విచారణ**



న్యూఢిల్లీ జనసంఘర్షణ

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియకు సంబంధించిన ఎంపిక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగిస్తూ కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టంపై సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను వాయిదా వేయాలన్న కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. తాను 'శబరిమల ఆలయ ప్రవేశం' కేసు విచారణలో

➤ మిగతా 2వ పేజిలో..

# రిజర్వ్ ఫారెస్ట్ భూములపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**రెవెన్యూ రికార్డులు యాజమాన్య హక్కులు కల్పించవని స్పష్టీకరణ**

పినపాక జనసంఘర్షణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కాల్వలనాగరంలోని 600 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములకు సంబంధించి సుప్రీంకోర్టు బుధవారం తుది తీర్పునిచ్చింది. ఈ భూములపై దాఖలైన పిటిషన్ను కొట్టివేస్తూ, గతంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టి ధర్మాసనం సమర్థించింది. ఈ తీర్పుతో సర్వే నంబర్ 81లోని సదరు భూములు అటవీ శాఖకే చెందుతాయని స్పష్టమైంది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేస్తూ.. రెవెన్యూ రికార్డులు కేవలం పన్నుల వసూలు కోసం మాత్రమేనని, అవి భూమిపై యాజమాన్య హక్కులను కల్పించబోవని తేల్చి చెప్పింది. సరైన పట్టా సర్టిఫికేట్ లేకుండా కేవలం పహాణీలు లేదా ఖాస్రా పట్టీల ఆధారంగా హక్కులు కోరలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. 1950 నాటి నిజాం కాలపు అటవీ గెజిట్ నోటిఫికేషన్ను

➤ మిగతా 2వ పేజిలో..

## టీటీడీ పాలకమండలి


# సంచలన నిర్ణయాలు

**భక్తుల సౌకర్యాలు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత**

తిరుపతి జనసంఘర్షణ

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి భక్తుల సౌకర్యార్థం మరియు ఆలయాల అభివృద్ధి కోసం పలు కీలక నిర్ణయాలను ఆమోదించింది. ఇందులో భాగంగా తిరుమలలో నూతన పరిపాలనా భవన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు, వరాహస్వామి గెస్ట్ హౌస్-1 ఆధునీకరణ పనుల కోసం రూ.3.6 కోట్లను కేటాయించింది. పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేయనున్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించేలా తిరుమలలోని 51 ప్రాంతాలకు భక్తి భావం ఉట్టిపడేలా నూతన నామకరణం చేయాలని బోర్డు నిర్ణయించింది.

సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ కళాకారిణి శోభరాజ్ను టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమించగా, ఖమ్మం జిల్లాలో



20 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఆలయ నిర్మాణానికి ఆమోదం లభించింది. అదేవిధంగా సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# పాపికొండలు విహారయాత్ర తాత్కాలిక నిలుపుదల



రాజమండ్రి జనసంఘర్షణ

రెండు తెలుగు రాష్ట్రాల్లోని పర్యాటకులకు అత్యంత ఇష్టమైన పాపికొండలు విహారయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు, పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలవనరుల శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గోదావరి నదిలో ప్రయాణించే పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా బోటు ప్రయాణాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

➤ మిగతా 2వ పేజిలో..

# విజయ్ సర్కార్ ఏర్పాటుపై ఉత్కంఠ

**మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ స్పష్టీకరణ**

చెన్నై జనసంఘర్షణ :

తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్కు రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ గట్టి షాక్ ఇచ్చారు. తగినంత సంఖ్యాబలం చూపించలేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు విజయ్కు అనుమతి నిరాకరించారు. బుధవారం మధ్యాహ్నం రాజ్భవన్లో గవర్నర్తో భేటీ అయిన విజయ్, తాను ప్రభుత్వం ఏర్పాటు చేస్తానని సంసిద్ధత వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వం ఏర్పాటుకు కనీసం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు తప్పనిసరని, ఆ మేరకు మద్దతు ఇస్తున్న పార్టీల అధికారిక లేఖలను సమర్పించాలని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం, కాంగ్రెస్ మద్దతు కలిపినా విజయ్ పక్షాన 112 మంది ఎమ్మెల్యేల బలం మాత్రమే కనిపిస్తోంది. విజయ్ రెండు స్థానాల్లో విజయం సాధించడంతో ఒక సీటును వదులుకోవాల్సి ఉంటుంది, దీనివల్ల టీవీకే బలం 107కు తగ్గుతుంది. అంటే, మ్యాజిక్ ఫిగర్ 118ని చేరుకోవడానికి విజయ్కు మరో ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్ మద్దతు ఇస్తున్నట్లు చెపుతున్నా, ఇతర చిన్న పార్టీలైన పీఎంకే, సీపీఐ, సీపీఎం వంటి పార్టీల నుంచి అధికారిక మద్దతు లేఖలు అందితేనే విజయ్ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించే అవకాశం ఉంటుంది.



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకుంటానని

➤ మిగతా 2వ పేజిలో..

# వాయిదాకు సుప్రీంకోర్టు నిరాకరణ

**మొదటిపేజీ తరువాయి..** బిజీగా ఉన్నందున, ఈ కేసును కొద్దిరోజుల పాటు వాయిదా వేయాలని కోరారు. అయితే, జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ విన్నపాన్ని తిరస్కరించారు. ఈ పిటిషన్ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, విచారణ తేదీని చాలా కాలం క్రితమే ఖరారు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శబరిమల కేసు గురించి ప్రస్తావిస్తూనే, ప్రస్తుత విచారణను వాయిదా వేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చుతూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ మార్పు వల్ల ప్రభుత్వానికి అనుకూలమైన వారినే ఎన్నికల అధికారులుగా నియమించుకునే ప్రమాదం ఉందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించే అవకాశం ఉందన్న పిటిషనర్ల వాదనలపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

# టీటీడీ పాలకమండలి సంచలన నిర్ణయాలు

**మొదటిపేజీ తరువాయి..** కోయంబత్తూరులో గతంలో ఆలయ నిర్మాణం కోసం కేటాయించిన 20 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని బోర్డు తీర్మానించింది. గ్రామీణ ఆలయాలకు ఇచ్చే ధూప దీప నైవేద్యం పథకం నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ అర్చకులకు తీపి కబురు అందించింది.

ఉద్యోగుల సంక్షేమంపై కూడా పాలకమండలి ప్రత్యేక దృష్టి సారించింది. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి దర్శనం, లడ్డూ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. అలాగే ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధికి ప్రత్యేక కమిటీని నియమించింది. ఇక వేసవి సెలవుల దృష్ట్యా సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు మే 1 నుంచి జూలై 15 వరకు విఐపి సిఫార్సు లేఖలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.

# విజయ్ సర్కార్ ఏర్పాటుపై ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి..** విజయ్ గవర్నర్‌కు వివరించినప్పటికీ, ఆయన ఆ వివరణతో సంతృప్తి చెందలేదు. ముందుగా సంఖ్యాబలాన్ని అధికారికంగా చూపించాల్సిందేనని గవర్నర్ తేల్చి చెప్పారు. మరోవైపు, గురువారం ఉదయం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు టీవీకే వర్గాలు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశాయి. కానీ, గవర్నర్ నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఈ కార్యక్రమంపై సందిగ్ధత నెలకొంది. మద్దతు ఎమ్మెల్యేల జాబితాను విజయ్ ఎప్పుడు సమర్పిస్తారో, గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్నది ఇప్పుడు తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# పాపికొండలు విహారయాత్ర తాత్కాలిక నిలుపుదల

**మొదటిపేజీ తరువాయి..** మరోవైపు తమిళనాడులోని వాతావరణ పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చి, నదీ ప్రవాహం సాధారణ స్థితికి చేరుకున్న తర్వాతే యాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం స్పష్టం చేసింది. యాత్ర మళ్ళీ ఎప్పుడు ప్రారంభమవుతుందనే వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని, అప్పటివరకు పర్యాటకులు అధికారులకు సహకరించి తమ పర్యటనలను వాయిదా వేసుకోవాలని కోరారు.

# రిజర్వ్ ఫారెస్ట్ భూములపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**మొదటిపేజీ తరువాయి..** సవాలు చేసిన అప్పీలుదారులు, తమ వాదనను నిరూపించే అసలు పత్రాలను సమర్పించడంలో విఫలమయ్యారని కోర్టు పేర్కొంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ న్యాయపోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో ముగింపు లభించింది.

## అమరావతి పేరుతో బాబు దుబారా

### కలెక్టరేట్ ముందు చింతా ధర్నా

**కాకినాడ, మే6 :** కాకినాడ కలెక్టరేట్ వద్ద మాజీ ఎంపీ చింతా మోహన్ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిని ఎంత మంది ప్రజలు కోరుకుంటున్నారని చంద్రబాబును అడుగుతున్నా? అంటూ నిలదీశారు. కాసేపు అమరావతి దేవతల రాజధాని అంటాడు. మరికాసేపు మనుషుల రాజధాని అంటాడు. రేపు ఏ రాజధాని అంటాడో తెలియదు' అంటూ చింతా మోహన్ మండిపడ్డారు. రాజధాని ప్రాంతంలో కర్ర తుమ్మలు కొట్టడానికే రూ.40-50 కోట్లు ఖర్చు చేశారు. సచివాలయం భవనాలకు అద్దాలను బిగించేందుకు రూ.2 వేల కోట్లు ఖర్చు చేయడం అవసరమా చంద్రబాబు?. రాష్ట్రం అప్పుల్లో ఉంది.. చంద్రబాబు చాలా తప్పులు చేస్తున్నాడు. సచివాలయానికి రాయలసీమ, ఉత్తరాంధ్ర, ఒంగోలు నుండి కూడా ఒక్కరు రావడం లేదు. రాజధానిని చంద్రబాబు తన సొంత ఆలోచనతో చేసుకుంటున్నాడు' అంటూ చింతా మోహన్ ధ్వజమెత్తారు.

## ధర్మవరంలో ఎటిఎంను ఎత్తుకెళ్లిన దొంగలు

**ధర్మవరం, మే6 :** శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో దొంగలు రెచ్చిపోయారు. పార్థసారథి నగర్‌లో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ బ్యాంకు ఏటీఎంను ఎత్తుకెళ్లారు. తెల్లవారుజామున బొలెరో వాహనంలో వచ్చిన ముగ్గురు దొంగలు మాస్కులు ధరించి ఏటీఎంలోకి చొరబడ్డారు. రాడ్లతో దానిని పెకిలించడానికి ప్రయత్నించారు. ఎంతకీ రాకపోవడంతో తాళ్లు కట్టి బొలెరో వాహనంతో గట్టిగా లాగారు. ఎటీఎంను వాహనంలోకి ఎక్కించి పరారయ్యారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దొంగలు
వాహనంలో బత్తలపల్లి వైపు వెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆ మార్గంలో తనిఖీలు చేపట్టారు.

## పారదర్శకంగా బదిలీల ప్రక్రియ

### ఉద్యోగుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత

### బదిలీల పక్రియ ఆదర్శంగా నిలిచేలా చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైద్రాబాద్, మే6 :** ఉద్యోగుల సౌలభ్యం, సమానత్వం, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ శాఖ పరిధిలో బదిలీల పక్రియను ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఉద్యోగుల బదిలీల పక్రియను సంక్షేమ శాఖ పరిధిలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా అమలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, దివ్యాంగుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో దీర్ఘకాలం చాలా సేవలందించిన ఉద్యోగులకు వారు కోరుకున్న ప్రాంతాల్లో పోస్టింగులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు, దంపతులు ఒకే చోట పనిచేసే 'స్పౌస్ కేసులు' వంటి అంశాలను సానుకూలంగా పరిగణించాలని ఆదేశించారు. దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన వారికి మానవీయ దృక్పథంతో న్యాయం చేయాలని పేర్కొన్నారు. బదిలీలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి వాటిని ఉద్యోగులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి దశలో డిజిటల్ పద్ధతులను వినియోగించి మానవ జోక్యం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వేగంగా స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిడి లేదా ఇతర వ్యక్తిగత ప్రభావాలు లేకుండా నిష్పాక్షికంగా పక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. గురుకుల సంస్థల్లో బోధన నాణ్యత దెబ్బతినకుండా అవసరమైన సిబ్బంది సమతుల్యతను కాపాడాలని చెప్పారు. మహిళా ఉద్యోగులు, దివ్యాంగులు, సీనియర్ ఉద్యోగులకు ప్రత్యేక సౌలభ్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో అమలు చేసిన 370 జీవో కారణంగా ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 190 జీవో జారీ చేసినప్పటికీ అమలులో సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ?ఉక్ష 190 జీవో అమలు సాధ్యాసాధ్యాలను సమగ్రంగా పరిశీలించి అమలు చేసేలా కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు అన్యాయం జరగకుండా సమతుల్య నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉద్యోగులు సంతృప్తిగా, మనశ్శాంతితో పనిచేసే వాతావరణం కల్పించడం ద్వారా బోధనలో నాణ్యత మరింత మెరుగవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సంక్షేమ శాఖలో బదిలీల పక్రియను ఆదర్శంగా నిలిచే విధంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ధరలు

### ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, మే6 :** మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు వచ్చేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్ విధానం ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు.

# ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

### రైల్వే జోన్ ఏర్పాటు అంశంపై బిజెపి చీఫ్ మాధవ్

**విశాఖపట్నం, మే6 :** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని, ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు దక్కుతుందని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు అంశంపై ఆయన స్పందించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా కార్యక్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ మాట్లాడారు. ఈ రైల్వే జోన్ సాధన కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసిందని, విభజన చట్టంలో ఈ అంశంపై స్పష్టత లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర విభజన చట్టంలో ప్రత్యేక రైల్వే జోన్ ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనలేదు.. కేవలం ఈ అంశాన్ని పరిశీలించాలని మాత్రమే ఉంది. కానీ, 2019 ఎన్నికలకు ముందే ఈ జోన్‌ను ప్రకటించాం.. ఇప్పుడు ఆ కల నెరవేరింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని అందించడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ సుదీర్ఘ పక్రియలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ
మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ జోన్ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కీలక పాత్ర పోషించారు. వీరందరికీ కృతజ్ఞతలు. ఒకప్పుడు పీయూష్ గోయల్ మాట్లాడుతూ తెలంగాణ ఇవ్వడం సులువు, కానీ రైల్వే జోన్ ఇవ్వడం కష్టం అని అన్నారు. . అమరావతి రాజధానికి ఏ విధంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారో, అదే తరహాలో రైల్వే జోన్‌కు కూడా గెజిట్ నోటిఫికేషన్ వచ్చింది. రైల్వే జోన్ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రభుత్వం మంచి చేసినా వైఎస్సార్‌సీపీ, వామపక్షాలు గుర్తించడం లేదు. ఈ నెల 10వ తేదీ తర్వాత రాజకీయాల్లో మార్పులు రాబోతున్నాయి. తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీకి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే తెలంగాణ, కర్ణాటక రాష్టాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడతాయి' అని అన్నారు.

## సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

### జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సిఎం

### డిజిపి సివి ఆనంద్‌కు ఆదేశాలు జారీ

**హైదరాబాద్, మే6 :** తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

## రైతులను ముంచి..ఇప్పుడు మొసలి కన్నీరు

### కెసిఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ, మే6 :**
కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు
మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహూల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ
కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది

# ప్రజా సేవలో 'శంకరన్న' మార్క్

- **మురుగు కాలువలు శుభ్రం చేస్తూ ఆదర్శంగా సర్పంచ్**
- **నాయకుడంటే ఇతడే: మాటలు తక్కువ.. పని ఎక్కువ అని నిరూపించిన సర్పంచ్.**

ఇల్లందు మే 06 (జన సంఘర్షణ)

చల్లసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏపే శంకర్ బుధవారం ముకుందాపురం (క్యాంపు) సెంటర్‌లో స్వయంగా మురుగు కాలువల పూడికతీత పనులు చేపట్టి వార్తల్లో నిలిచారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన స్వయంగా కాలువల్లోని వ్యర్థాలను తొలగిస్తూ ప్రజల పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలంగా ఈ సెంటర్‌లోని సైడ్ డ్రైనేజీలు పూడికతో నిండిపోయి, మురుగు నీరు నిలిచిపోయి ఉంది. దీనివల్ల దోమలు వృద్ధి చెంది గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నామని పలుమార్లు మొరపెట్టుకున్నారు. ప్రజా సమస్య తీవ్రతను గుర్తించిన శంకర్, అధికారుల ఆదేశాల కోసం వేచి చూడకుండా తానే స్వయంగా రంగంలోకి దిగి పనులను ప్రారంభించడం విశేషం. ఈ పనుల్లో ఉపసర్పంచ్ గుగ్గిల నరేష్, పారిశుద్ధ్య కార్మికులు సర్పంచ్‌కు తోడయ్యారు. ఒక ఉన్నతమైన ప్రజా ప్రతినిధి హోదాలో ఉండి కూడా, సామాన్యుడిలా మురుగు కాలువలోకి దిగి పని చేయడం చూసి స్థానిక ప్రజలు ఆశ్చర్యంతో పాటు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకుడు అంటే కేవలం ఏసీ రూముల్లో కూర్చుని ఆదేశాలు ఇచ్చేవాడు కాదు, క్షేత్రస్థాయిలో పని చేసేవాడని ఆయన నిరూపించారు.

గ్రామస్తుల కథనం ప్రకారం.. గతంలో మాజీ సర్పంచ్ కల్తీ సుభద్ర హయాంలో మాత్రమే ఇక్కడ క్రమ పద్ధతిలో క్లీనింగ్ పనులు జరిగాయి. ఆ తర్వాత ఎవరూ ఈ సమస్యను పట్టించుకోకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇప్పుడు మళ్ళీ సర్పంచ్ శంకర్ ప్రత్యేక చొరవ తీసుకోవడంపై "నిజమైన ప్రజా నాయకుడు" అంటూ గ్రామ పెద్దలు ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్పంచ్ శంకర్ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఏ సమస్య వచ్చినా, ఏ సమయంలో ఫోన్ చేసినా వెంటనే స్పందిస్తారని ప్రజలు కొనియాడుతున్నారు. ఆయన పదవిని ఒక అధికారంగా కాకుండా, బాధ్యతగా భావిస్తూ ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని, అందుకే ఆయనను అందరూ 'మన శంకరన్న' అని ప్రేమగా పిలుచుకుంటారని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు.





సర్పంచ్ ఏపే శంకర్ మాట్లాడుతూ.. తన గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం పారిశుద్ధ్యం మాత్రమే కాకుండా, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో చల్లసముద్రాన్ని జిల్లాలోనే నంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దాలని సంకల్పించినట్లు ఆయన వివరించారు. ప్రజల సహకారం ఉంటే ఏదైనా సాధ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పనులను ఐక్యకూటమి నాయకులు బండారి వెంకన్న, నరాటి వెంకటేశ్వర్లు, మోడెం కోటయ్య గౌడ్, జర్నలిస్ట్ శోభన్ తదితరులు పర్యవేక్షించారు. సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగడంతో పనులు శరవేగంగా సాగాయి. పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి గల్లీని క్లీన్ అండ్ గ్రీన్ గా మారుస్తామని ఈ సందర్భంగా పారిశుద్ధ్య బృందానికి ఆయన దిశానిర్దేశం చేశారు. చివరగా, గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఉంటే గ్రామాభివృద్ధి సులభమవుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఆయన చేస్తున్న ఈ కృషిని చూసి పరిసర గ్రామాల ప్రజలు సైతం అభినందనలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సట్ల శ్రీనివాస్ గౌడ్, ఆయిల్ నారాయణ గౌడ్, యాకయ్య గౌడ్, కొత్త యాదగిరి గౌడ్, కాటూరి సతీష్, స్థానిక గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఏసీబీ వలలో చిక్కుకున్నారు

బోధన్: మే 06 జన సంఘర్షణ

నిజామాబాద్ జిల్లా, బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మంగళవారం మధ్యాహ్నం నిందితుడైన అధికారి చిత్తనోజు భాస్కర చారి, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఫిర్యాది సోదరుడి కుమారుడిని ఒక క్రిమినల్ కేసులో ఇరికించకుండా ఉంటానని చెప్పి ఫిర్యాదు నుండి 7,000 వేల రూ.లంచం డిమాండ్ చేస్తూ, తీసుకుంటూ పోలీస్ స్టేషన్‌లో రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి డిఎస్పీ శేఖర్ గౌడ్ పట్టుకున్నారు. మొదటగా ఎఓ 10, వేల రూ.డిమాండ్ చేయగా, ఫిర్యాది అభ్యర్థన మేరకు దానిని 7,000 రూకు తగ్గించారు. ఎఓ సూచన మేరకు అతని స్వాధీనంలో ఉన్న రూ. 7,000 కలుషితమైన లంచం సొమ్మును స్వాధీనం చేసుకోనున్నారు. ఈ విధంగా ఎఓ 7,000 రూ. అక్రమ ప్రయోజనాన్ని స్వీకరించి, తద్వారా తన ప్రభుత్వ విధులను నిజాయితీ లేకుండా మరియు అనుచితంగా నిర్వర్తించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని గుర్తింపు గోప్యంగా ఉంచబడింది. అందువల్ల, ఏఓను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో, ఎస్‌పిఈ ఏసీబీ కేసుల విచారణ కొరకు నియమించబడిన రెండవ అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరచడం జరుగుతోంది. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

**1064 ఫోన్ నంబర్‌కు కాల్ చేయండి (టోల్ ఫ్రీ నంబర్)**

ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ అయిన 1064ను




సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ తెలంగాణ ఏసీబీ, మాజీ/పూర్వపు ట్విట్టర్ తెలంగాణ ఏసీబీ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి, ఏసీబీ క్యూఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించబడుతుంది. బాధితుడు, ఫిర్యాదుదారుడి పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# అనూహ్య పుట్టినరోజు వేడుకల్లో వెల్లివిరిసిన గులాబీ శ్రేణుల ఐక్యత

ఇల్లందు మే 06 (జన సంఘర్షణ)

ఇల్లందు మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ పింగళి అనూహ్య నరేష్ పుట్టినరోజు వేడుకలు నేడు నియోజకవర్గ కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. కేవలం ఒక పుట్టినరోజు వేడుకలా కాకుండా, పార్టీ శ్రేణుల మధ్య ఆత్మీయ కలయికగా సాగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఒక సామాన్య కార్యకర్త నుంచి ప్రజాప్రతినిధిగా ఎదుగుతున్న క్రమంలో ఆమె అందిస్తున్న సేవలను కొనియాడుతూ, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.




**రాజకీయ వేదికపై ఆత్మీయ వేడుక: ఐక్యతకు నిదర్శనం**

సాధారణంగా రాజకీయ కార్యాలయాలు అంటే ఎప్పుడూ ప్రజల సమస్యలు, నిరసనలు, చర్చలతో కిటకిటలాడుతుంటాయి. కానీ, నేడు ఇల్లందు బిఆర్ఎస్ కార్యాలయం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. 19వ వార్డు కౌన్సిలర్ పింగళి అనూహ్య నరేష్ పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీలోని అగ్ర నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు అంతా ఒక్కతాటిపైకి వచ్చి వేడుకలు నిర్వహించడం విశేషం. ఇది కేవలం వ్యక్తిగత వేడుక మాత్రమే కాదు, పార్టీ అంతర్గత బలాన్ని మరియు నాయకత్వం పట్ల ఉన్న గౌరవాన్ని చాటిచెప్పే సందర్భమని భావిస్తున్నారు.

**ప్రజలే బలం.. సేవే మార్గం**

పదవులు వస్తుంటాయి, పోతుంటాయి.. కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నప్పుడే రాజకీయ జీవితానికి సార్థకత లభిస్తుంది. 19వ వార్డు కౌన్సిలర్‌గా అనూహ్య నరేష్ తనదైన శైలిలో వార్డు అభివృద్ధికి కృషి చేస్తూ, పార్టీ శ్రేణుల అభిమానాన్ని చూరగొన్నారు. నేడు ఆమె పుట్టినరోజున పట్టణ, మండల స్థాయి నాయకులు హాజరవ్వడం ఆమె రాజకీయ పరిణతిని సూచిస్తోంది. రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ఇటువంటి ఐక్యత పార్టీకి అత్యవసరమని ఈ సందర్భం మరోసారి స్పష్టం చేసింది.

## గార్లలో ఎమ్మెల్యే కనకయ్య పర్యటన: పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ఇల్లందు మే 06 (జన సంఘర్షణ)




ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం గార్ల మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు (లబ్ధిదారు మండ రజిత-రవి) గృహ ప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక రామాలయంలో జరుగుతున్న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రజా ప్రతినిధులు గంగావత్ రాంసింగ్, బానోత్ మోతిలాల్, వీరన్న, జారిన బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఎక్సైజ్ స్టేషన్‌లో రేపు వాహనాల వేలం

ఇల్లందు మే 06 (జన సంఘర్షణ)

ఇల్లందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మే 7వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు మూడు ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఎక్సైజ్ పోలీసులు వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఈ 03 వాహనాలను వేలం వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, పాన్ కార్డు వెంట తీసుకురావాల్సి ఉంటుంది. నేరుగా స్టేషన్ ఆవరణకు చేరుకుని నిబంధనల మేరకు వేలంలో పాల్గొనవచ్చని ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## విద్యార్థి కదిలే మేఘం

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మే 06,(జన సంఘర్షణ):

విధ్యార్ధి జ్ఞానార్ధి పాఠశాల వొడిలో
గురుబోధల ఔపోసనల
చలనశీలి చైతన్యధీప్తి
జ్ఞానాన్ని గుప్పిటపట్టి
వర్తమాన వెన్నుపై
భవిష్య ప్రగతి నిర్మాణానికి
పయనమయ్యే మేఘం
జ్ఞానార్జన జగతికొరకు
జ్ఞానం శీలతకొరకు
ధర్మార్ధ కామమోక్ష పురుషార్ధ నియమాల
బోధివృక్షమే పాఠశాల
సారంలేని చదువులు
బాధ్యతలెరుగని బతుకులు
సంస్కారమెరుగని సానిబతుకులు
చచ్చుపుచ్చులబతుకున్నీ
నేలజారిన నేతిచందమే...
పారే నీటిలా వీచే గాలిలా
జ్ఞానం పయనించాల్సందే
జ్ఞానం పంచాల్సిందే
జ్ఞానమేఘమా...
పయనించు...వర్షించు...
జ్ఞాననిధుల ఫలాల పండగ.



**– కొండూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్ ఎస్‌పిటియు, హైదరాబాద్**

## రైతు క్షేమమే లక్ష్యం: ఆయిల్ పామ్ సాగుపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిశానిర్దేశం

దుమ్ముగూడెం, మే 06 (జన సంఘర్షణ)



అన్నదాతల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. ఇక్కడి రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, సాగులో ఆధునిక పోకడలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్ డిమాండ్ ఉన్న వాణిజ్య పంటల వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలంటే ఆయిల్ పామ్ సాగు ఒక గొప్ప ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. తక్కువ శ్రమ, అధిక లాభాలు ఇచ్చే ఇలాంటి పంటలను ఎంచుకోవడంలో అధికారుల సలహాలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు, సదుపాయాలను రైతులు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో సాగాలని కోరారు. రైతు సంక్షేమం అనేది కేవలం నినాదం కాదని, అది కార్యాచరణలోకి రావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో రైతులతో సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజకూ గిట్టుబాటు ధర దక్కేలా చూడటమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన విభాగం నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చొరవతో దుమ్ముగూడెం ప్రాంత రైతులు ఆయిల్ పామ్ సాగు పట్ల ఆసక్తి కనబరుస్తుండటం గమనార్హం.

జన సంఘర్షణ
గురువారం
07 మే 2026

# బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మగ్గరి హన్మండ్లు పాలకవర్గం

**❑ హైకోర్టు తీర్పుతో పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిల నియమాకాలను రద్దు చేస్తూ పాతపాలక వర్గాలకే బాద్యతలను అప్పజెప్పినా రాష్ట్ర ప్రభుత్వం**

బోధన్ మే 06 జన సంఘర్షణ

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా మగ్గరి హన్మండ్లు, పాలకవర్గ సభ్యులుగా బుధవారం బాధ్యతలను తీసుకోవడం జరిగింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ పాలకవర్గలను రద్దు చేస్తూ జీవో ఇవ్వడంతో అట్టి జీవోపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని సహకార సంఘాల అధ్యక్షులు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. సహకార సంఘల రద్దు పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపడుతూ 2025 ఫిబ్రవరి 14 నాటికి ఉన్న ఎన్నికైన మేనేజింగ్ కమిటీ కొనసాగాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగింది, ఏదైతే తెలంగాణ ప్రభుత్వం నూతన పిఎసిఎస్ లు ఏర్పాటు అయ్యేంతవరకు ఇట్టి పాలక పాలకవర్గాలనే కొనసాగించాలని కోరడంతో ఈరోజు తెలంగాణలోని అన్ని సహకార సంఘాల్లో పలకవర్గమే కొలువుదిరింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, ఉపాధ్యక్షులుగా ఖాజా అశముద్దీన్ పాలకవర్గ సభ్యులు ఆయిటి విజయ్, కట్ట అంజా గౌడ్, ప్రదీప్ రావు బాలచందర్ గౌడ్, లక్ష్మి, మనోహర్ రావు, గంగాధర్ సంపూర్ణ సీఈవో రమేష్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు మట్లాడుతు.. ఏదైతే సహకార సంఘాల చైర్మన్ లందరూ హైకోర్టును ఆశ్రయించడం వల్ల ఈ రోజుల్లో రైతులకు సేవ చేసే భాగ్యం మళ్లీ కలిగిందని ఈ సందర్భంగా న్యాయస్థానానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా బినోల సహకార సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నాము అన్నారు. ఇప్పటివరకు మా వినుల సహకార సంఘం పరిధిలోని అన్ని గ్రామాల్లో దాదాపు 70% వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది ఏదైతే ఇంకా 30% దాన్యం ఉంది ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో వడ్లు ఎండ తీవ్రతకు నూక ఐతుందని చెప్పేసి పలు రైస్ మిల్లల్లో రైతులకు ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. కలెక్టర్ చొరవ తీసుకొని రైస్ మిల్లలతో మాట్లాడి ఎత్తి



ధాన్యాన్ని ఎటువంటి కట్టింగ్ లేకుండా ఫలితంగా తిన అన్లోడింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పేసి సందర్భంగా మా పాలకవర్గం కోరుతున్నాది. గత మూడు నెలల కింద మా పాలకవర్గ సభ్యుడైన నాడాపూర్ గ్రామానికి చెందిన ఎండల నవీన్ గారు బ్రెయిన్ స్టోక్ తో మరణించడం జరిగింది. వారిని మరణం మా పాలకవర్గ సభ్యులందరిని దిగ్భ్రంతికి గురిచేసింది. వారి ఆత్మకు శాంతి కలగాలని ఈరోజు సహకార సంఘంలో వారి ఫోటోకు పూలదండ వేసి నివాళులర్పించారు.

# తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత పద్మశాలి నియామకం..



హైదరాబాద్ సిటిబ్యూరో /మే 6( జనసంఘర్షణ )

తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత పద్మశాలి నియమితులయ్యారు. పద్మశాలి సమాజానికి చెందిన ఆమె 2010 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు. ఈ నియామకానికి సంబంధించి జక్కని అనిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మీనాక్షి నటరాజన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి, ముఖ్యంగా పద్మశాలి హ్యాండ్లూమ్ సంక్షేమానికి కృషి చేస్తానని, సంప్రదాయ వృత్తిని ఆధునిక మార్కెట్‌కు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గురుకుల జూనియర్ కాలేజీల్లో స్పాట్ కౌన్సిలింగ్




భద్రాద్రి కొత్తగూడెం మే 06 (జన సంఘర్షణ)

ఖమ్మం జిల్లాల గిరిజన గురుకుల జూనియర్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. మే 16న బాలురకు, మే 18న బాలికలకు ఉదయం 9 గంటలకు భద్రాచలం గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

# అక్షర యోధుడు నిట్ట సుదర్శనకు 'దళిత రత్న' గౌరవం

**❑ ఇల్లందు గడ్డపై ఘన సన్మానం**

ఇల్లందు మే 06 (జన సంఘర్షణ)

సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల ఆవేదనను తన కలం ద్వారా ప్రపంచానికి చాటుతూ, నిరంతరం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న సీనియర్ దళిత జర్నలిస్ట్ నిట్ట సుదర్శనను 'దళిత రత్న' పురస్కారం వరించడం అక్షరానికి దక్కిన అసలైన గౌరవం. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా ఆయన ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో సుదర్శనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేరంగుల పోశం, రాచపల్లి శ్రీనివాస్, ఇమ్రాన్ , తెలంగాణ ఉద్యమకారుడు రాంలాల్ పాసి తదితరులు పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించారు. సుదర్శన వంటి నిబద్ధత గల జర్నలిస్టులు ఉండటం ఇల్లందు ప్రాంతానికే గర్వకారణమని వారు కొనియాడారు. దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. వార్తలు రాయడం అంటే కేవలం సమాచారం ఇవ్వడం మాత్రమే కాదని, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ పీడిత ప్రజల పక్షాన నిలబడటమని సుదర్శన నిరూపించారన్నారు. అధికారిక యంత్రాంగాన్ని ప్రశ్నిస్తూ, అట్టడుగు వర్గాల గొంతుకగా నిలబడటంలో ఆయన శైలి విశిష్టమైనదని, అందుకే ఈ 'దళిత రత్న' పురస్కారం ఆయనను వెతుక్కుంటూ వచ్చిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ, సుదర్శన తన కలం పదును తగ్గించకుండా జర్నలిజం విలువలను కాపాడారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సన్మానం కేవలం ఒక వ్యక్తికి జరిగిన సత్కారం కాదు, నిజాయితీగా పనిచేసే జర్నలిజానికి దక్కిన గుర్తింపు అని ఉద్యమ నేత రాంలాల్ పాసి ఉద్ఘాటించారు.చివరగా, ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని నిట్ట సుదర్శన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన శ్వాస ఉన్నంత వరకు అక్షర పోరాటం సాగిస్తానని ఆయన ప్రతినబూనారు. సమాజంలో మార్పు కోసం పరితపించే ప్రతి కలం వెనుక ఇలాంటి





ప్రోత్సాహం ఉంటే, మరింత మంది జర్నలిస్టులు ప్రజా క్షేత్రంలో ధైర్యంగా పనిచేయగలరని ఈ కార్యక్రమం నిరూపించింది.

**కలం ఆగదు.. గళం తగ్గదు: దళిత రత్న సుదర్శనకు నీరాజనం!**

సమాజపు చీకటి కోణాలను అక్షర దీపంతో వెలిగిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన జర్నలిస్ట్ నిట్ట సుదర్శన 'దళిత రత్న' పురస్కారం అందుకోవడం సామాజిక పోరాట విజయానికి నిదర్శనం. ఇల్లందు కేంద్రంగా జరిగిన ఆయన సన్మాన సభలో దిండిగల రాజేందర్ వంటి ప్రముఖులు పేర్కొన్నట్లుగా, అక్షరం ఆయుధంగా మలచుకున్న వ్యక్తికి దక్కిన ఈ గౌరవం, వ్యవస్థను ప్రశ్నించే ప్రతి గొంతుకకు దక్కిన ప్రేరణ. పదవులు, పురస్కారాల కంటే ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా సాగుతున్న సుదర్శన ప్రయాణం, నేటి తరం జర్నలిస్టులకు ఒక ఆలోచనాత్మక పాఠం.

# మండలాల అధ్యక్షులు గ్రామలలో ఉన్న సమస్యలను గుర్తించాలి



**❑ ఎమ్మెల్యే మదన్ మోహన్**

ఎల్లారెడ్డి, మే -6(జన సంఘర్షణ )

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నూతనంగా నియమితులైన 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ఎమ్మెల్యే మదన్ మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన మండల అధ్యక్షులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మండల అధ్యక్షులకు కీలక సూచనలు చేశారు. మండలాలు గ్రామాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతూ అందరినీ కలుపుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు గ్రామాలలో పర్యటిస్తూ పార్టీని పునరవ్యవస్థీకరించాలని సూచించారు. కేడర్‌ను సమర్థంగా కలుపుకొని పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో పార్టీ యాక్టివిటీ పెంచాలని, ప్రజల్లో నిరంతరం కనిపించే నాయకత్వమే నిలదొక్కుకుంటుందని పేర్కొంటూ "జో దిక్తా హై వు బెక్త హై " అనే వ్యాఖ్యను ప్రస్తావించారు. అలాగే మాటల్లో జాగ్రత్త, ప్రవర్తనలో పరిపక్వత అవసరమని సూచించారు. వివాదాస్పద సమావేశాలు, అనవసర రాజకీయ వివాదాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి సమస్యను ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రతిపక్షాల ప్రచారాన్ని గ్రామ స్థాయిలోనే సమర్థంగా ఎదుర్కోవాలని, కొత్త నాయకులను గుర్తించి పార్టీలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. "యాక్టివ్ కాదు... ప్రో-యాక్టివ్‌గా పని చేయాలి" అంటూ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని నూతన మండల అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సహకార సంఘ పాలకవర్గ సభ్యులు




ఎల్లారెడ్డి, మే - 6(జన సంఘర్షణ )

ఎల్లారెడ్డి ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడు ఏగుల నర్సింలు, ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు బుధవారం తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించారు. గత డిసెంబర్ నెల 19వ తేదీన సింగిల్ విండో పాలకవర్గాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయమై పలువురు సింగిల్ విండో చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించడంతో తిరిగి పాత పాలకవర్గలకు పదవి బాధ్యతలను అప్పగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దింతో జిల్లా సహకార సంఘ అధికారి రామ్మోహన్రావు ఆదేశాల మేరకు బుధవారం చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు.

# రామంతపూర్ గోకుల్ నగర్‌లో 2.45 కిలోల గంజాయి..



హైదరాబాద్ సిటిబ్యూరో / మే 6( జనసంఘర్షణ )

ఉప్పల్ ఎక్సైజ్ పరిధిలోని రామంత పూర్‌లో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. గోకుల్ నగర్‌లోని వారి వద్ద 2.46 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. ఒడిశా నుంచి గంజాయి తెప్పించి నగరంలో విక్రయాలు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ఎక్సైజ్ శాఖ మరింత గట్టి చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలి

**❑ ఏఎంసీ చైర్పర్సన్ రజితవెంకట్రాంరెడ్డి**




ఎల్లారెడ్డి, మే -6(జన సంఘర్షణ )

ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకట్రాం రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవశీలో భాగంగా రైతులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కమిటీ యార్డుకు తెచ్చి అమ్ముకునే విధంగా ప్రభుత్వం యొక్క గిట్టుబాటు ధరను పొందవలసినగా మార్కెట్ కమిటీ యొక్క వివిధ వసతులను సౌకర్యంలను పొందవలసినదిగా వారికి అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో చైర్పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, పాలకవర్గ సభ్యులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## హంగర్ గా, కారేగాం ఇసుక క్వారీ నుంచి అక్రమంగా ఇసుక తరలింపు

- తగ్గుతున్న భూగర్భ జలాలు.. ఎండిపోతున్న బోర్లు
- 10 గ్రామాలకు తాగునీరు నిలిచిపోయే పరిస్థితి
- అధికార పార్టీకి చెందిన నేతలే ఇసుక మాఫియా



పోతంగల్/ మే 6/(జన సంఘర్షణ)

ఒకవైపు కామారెడ్డి జిల్లా బీర్కూర్ 2021లో చెక్ డాం పేట మంజూరైన ఆరు ఇసుక క్వారీల నుంచి ఆరేళ్లపాటు విచ్చలవిడిగా అధికార పార్టీ కీలక నేతలు, వారి కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ మనుమడు, మరి కొంతమంది గత గులాబీ ప్రభుత్వంలో ఇష్ట రాజ్యాంగ మంజీరా నదిలో నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించకపోవడంతో ఈ ప్రాంతం ఎడారిగా మారింది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో, ఓ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత, ఈ చోట మోటార్ నాయకులు పట్టుకొని నిజామాబాద్ జిల్లా అంగర్గా, కారేగాం, పొతంగల్ మంజీరా నదిలో ఇసుక క్వారీలను ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల క్రితం ప్రారంభించారు. ఈ క్వారీలను నిబంధనలకు విరుద్ధంగా ఒకే వె బిల్లులో పై 10 లారీలు జీరోలో వెళ్ళిపోతున్నాయి. సమయపాలన లేకుండా అక్రమంగా ఇసుక తరలిపోతుంది. అధికార పార్టీకి చెందిన కొంతమంది కీలక నేతలు ఉండడంవల్ల పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు అందిన కాడికల్లో లక్షలు కూడా పెట్టుకుంటున్నాడు. కానీ దేశానికి అన్నం పెట్టే అన్నదాత నోట్లో మట్టి కొడుతున్నారు ఒకవైపు పాలకులు, మరొకవైపు అధికారులు. ప్రతిరోజు లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలిపోవడంతో ఈ మూడు ఇసుక క్వారీ వల్ల ఈ నెల రోజుల్లో మంజీరా నది నుంచి పైప్ లైన్ ద్వారా రెండు కిలోమీటర్లు మూడు కిలోమీటర్ల వరకు పైప్ లైన్ వేసుకొని పంటలు పండించుకుంటున్నారు, ఇసుక క్వారీలాల పూర్తిగా బోర్లు ఎత్తివేస్తాయి. ఎత్తిపోత పథకాలు ఎత్తిపోయాయి. దీనికి తోడు కారేగాం మంజీరా నది నుంచి పది గ్రామాలకు మంచినీటి సౌకర్యం అందించడానికి మంచి పథకం పనిచేస్తుంది. ప్రస్తుతం ఈ మంచినీటి పథకం ఎత్తి వేసే పరిస్థితి నెలకొంది. ఈ ఇసుక క్వారీ ల ను అధికారుల చుట్టూ, పాలకుల చుట్టూ తిరిగి విసిగిపోయిన అన్నదాత తమ కళ్ళముందే ప్రకృతి విచ్ఛిన్నమవుతుంటే అన్నదాత కళ్ళు మండిపోయాయి ఒకేసారి మంజీరా నదిలోకి పెద్ద ఎత్తున రైతులు తరలిపోయి అంగర్గా, కారేగాం ఇసుక క్వారీ లను రద్దు చేయాలంటూ నిరసన తెలిపారు. ఇసుక క్వారీలా వల్ల నదిని నమ్ముకుని బతుకుతున్న తమ నోట్లో మట్టి కొట్టి, ఇసుక బకాసురులు, పాలకులు, అధికారులు తమ ఆస్తులను రెట్టింపు చేసుకుంటున్నారు. గత పదిల కాలంలో గులాబీ కండువా కప్పుకుని ఇసుక దోపిడికి పాల్పడ్డ ఆ నాయకులే ఇప్పుడు కాంగ్రెస్ కండవుగా కప్పుకొని ఇసుక దోపిడీకి పాల్పడడంతో అన్నదాత ప్రత్యక్ష పోరాటానికి దిగుతున్నారు. క్వారీలను నిలిపివేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. బుధవారం పెద్ద ఎత్తున రైతులు కారేగాం మంజీరా నదిలోకి వెళ్లి నిరసన తెలిపారు. గంగమ్మ గర్భశోకం పెట్టించి తమ కడుపులను కొట్టకూడదంటూ అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. తక్షణం ఇసుక మాఫియా అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు. దీని యెడల రైతు ఉద్యమం మొదలవుతుందని అన్నదాతలు హెచ్చరిస్తున్నారు.

## షేక్ షబ్బీర్ శుభాకాంక్షల నడుమ ఖమ్మం సుడా చైర్మన్‌గా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నియామకం



సింగరేణి ప్రతినిధి (జన సంఘర్షణ)

ఖమ్మం జిల్లా అభివృద్ధికి మరో కీలక అడుగుగా తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం సుడా చైర్మన్‌గా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ని నియమించింది. ఈ నియామకంపై జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గత పదేళ్లుగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ఆయనకు ఉన్న అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం దృష్ట్యా ప్రభుత్వం ఈ బాధ్యతలను అప్పగించినట్లు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్ గారు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, దుర్గాప్రసాద్ నాయకత్వంలో ఖమ్మం పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలో మౌలిక వసతుల విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఆయన కృషి చేస్తారని స్థానికులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకం ఖమ్మం జిల్లాకు మరింత అభివృద్ధి తీసుకురానుందని పలువురు పేర్కొన్నారు.

## కోటగిరి సొసైటీ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన కూచి సిద్దు



కోటగిరి/మే6/(జనసంఘర్షణ)

కోటగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా బుధవారం కూచి సిద్ధు తిరిగి బాధ్యతలు చేపట్టారు. కొన్ని నెలల క్రితం సోసైటీ పాలక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్ట విరుద్ధమని సొసైటీ పాలకవర్గాల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్ళగా పాత పాలకవర్గాలను తిరిగి కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో సొసైటీ చైర్మన్లు సహా పాలపవర్గం సభ్యులు తిరిగి బాద్యతలు చేపట్టనున్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు కోటగిరి సొసైటీ చైర్మన్ గా పనిచేసిన కూచి సిద్దు, సొసైటీ డైరెక్టర్లతో కలిసి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొసైటీ పరిధిలోని రైతుల అభివృద్ధికి మరింత ఉత్తేజంతో కృషి చేస్తారని అన్నారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించి సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని చెప్పారు.

## అడవి తల్లే ఆధారం: భద్రాద్రి అడవుల్లో మొదలైన 'ఆకు' పోరాటం!

కొత్తగూడెం మే 06 (జన సంఘర్షణ)

ఎండలు మండుతున్నా.. వేడి గాలులు వీస్తున్నా.. ఆ గిరిజన పల్లెలకు మాత్రం అది ఉపాధి కాలం. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా అడవి తల్లే జీవనాధారంగా బతికే వేలాది గిరిజన కుటుంబాలకు ఇప్పుడు 'తునికి ఆకు' రూపంలో ప్రకృతి వరం ఇచ్చింది. వేసవి వచ్చిందంటే చాలు, గిరిజన గూడాలు ఖాళీ అవుతాయి. చంటి పిల్లల నుంచి పండు ముసలి వరకు అందరూ అడవి బాట పడతారు. ఇది కేవలం ఆకు సేకరణ కాదు, ఆ గిరిపుత్రుల ఏడాది కాలపు కష్టాలకు, అవసరాలకు పునాది వేసే ఉపాధి యజ్ఞం. జిల్లాలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు (కల్లాలు) సిద్ధమయ్యాయి. వేకువజామునే నిద్రలేచి, గంపలు పట్టుకుని మైళ్ల దూరం అడవిలోకి వెళ్లి, ఒక్కో ఆకును జాగ్రత్తగా కోసి తీసుకొస్తారు. ఇంటికి చేరాక కూడా విశ్రాంతి ఉండదు. ఆ ఆకులను లెక్కించి, కట్టలుగా కట్టి, కల్లాల వద్దకు చేర్చడం ఒక పెద్ద ప్రక్రియ. సుమారు రెండు నెలల పాటు సాగే ఈ సీజన్ కోసం గిరిజనులు ఏడాదంతా ఎదురుచూస్తారు. గిరిజనుల జీవితం ఈ తునికి ఆకు చుట్టూనే తిరుగుతుంది. కూతురి పెళ్లి అప్పు తీర్చాలన్నా, కొడుకు చదువుకు ఫీజు కట్టాలన్నా, ఇంటిపై కప్పు మార్చాలన్నా ఈ వేసవిలో సంపాదించే 'చెమట డబ్బులే' వారికి ఆధారం. రోజుకు సగటున ఒక్కో కుటుంబం 50 నుంచి 80 కట్టల వరకు సేకరిస్తుంది. అంటే, భగభగలాడే ఎండలో వారి అలుపెరగని శ్రమ దాగి ఉంది. కానీ, ఇంత కష్టపడి సేకరించిన ఆకుకు తగిన ప్రతిఫలం దక్కుతోందా? అంటే గిరిజనుల నుంచి వినిపిస్తున్న సమాధానం 'ప్రశ్నార్థకమే'. అడవిలో క్రూర మృగాల భయం, పాములు, తేళ్ల భయం మధ్య ప్రాణాలకు తెగించి సేకరించే ఈ ఆకుకు ప్రభుత్వం ఇచ్చే ధర తమ శ్రమకు సరిపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి ఇచ్చిన ఈ సంపదను సేకరించడంలో గిరిజనులు చూపే నైపుణ్యం అమోఘం. కేవలం బీడీల







తయారీకే కాకుండా, ఫారెస్ట్ ఎకానమీలో కీలక పాత్ర పోషించే ఈ తునికి ఆకు (౧వఅ౧బ ౧ాముట) సేకరణలో గిరిజనులను భాగస్వాములను చేయడం గొప్ప విషయమే అయినా, వారి సంక్షేమాన్ని విస్మరించకూడదు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గిరిజన సొసైటీల ద్వారా పూర్తిస్థాయిలో మేలు జరగాలి. ప్రస్తుతం మార్కెట్‌లో బీడీలకు ఉన్న డిమాండ్‌ను బట్టి చూస్తే, సేకరణ ధరను మరింత పెంచాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. అడవిలో దొరికే ప్రతి ఆకు వెనుక ఒక గిరిజన కుటుంబం ఆశలు ఉన్నాయి. ఆ ఆశలు చిగురించాలంటే ప్రభుత్వం గిట్టుబాటు ధర విషయంలో ఉదారంగా వ్యవహరించాలి. అటవీ శాఖ అధికారులు కల్లాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగునీరు, ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉంచాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎండ తీవ్రత దృష్ట్యా గిరిజన కూలీలకు బీమా సౌకర్యం కల్పించడం కూడా అత్యవసరం. అడవిని నమ్ముకున్న బిడ్డలకు అడవి సంపదపై పూర్తి హక్కులు ఉండాలి. 'తునికి ఆకు' కేవలం అటవీ ఆదాయ వనరుగా మాత్రమే కాకుండా, గిరిజనుల ఆత్మగౌరవ ప్రతీకగా మారాలి. ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశిద్దాం.

## మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై భగ్గుమన్న కమలదళం

- విశ్వాసాలపై 'రాజకీయ' బాణాలు

భద్రాచలం మే 06(జన సంఘర్షణ)

మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతున్నాయి. పవిత్రమైన రామనామాన్ని ఆర్థిక కోణంలో ముడిపెడుతూ ఆమె చేసిన వ్యాఖ్యలు, కేవలం ఒక నినాదాన్ని కాకుండా ఒక సంస్కృతిని విమర్శించినట్లుగా కనిపిస్తోంది. దీనిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంధించిన విమర్శనాస్త్రాలు, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆధ్యాత్మిక సెంటిమెంట్ ఏ స్థాయికి వెళ్తుందో సూచిస్తున్నాయి.

**వివాదానికి కేంద్రబిందువు: మంత్రి వ్యాఖ్యల అంతరార్థం**

తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కొండా సురేఖ, "జై శ్రీరామ్ అంటే పైసలు రాలతాయా?" అని ప్రశ్నించడం ద్వారా ఒక సున్నితమైన అంశాన్ని రాజకీయం చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తిని భౌతిక లాభాలతో పోల్చడం ద్వారా ఆమె కోట్లాది మంది హిందువుల మనోభావాలను గాయపరిచారని బీజేపీ నాయకత్వం ఆరోపిస్తోంది.

**సంస్కృతిపై దాడి: బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధ్వజం**

భద్రాచలం వేదికగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "జై శ్రీరామ్" అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదని, అది భారతీయ సనాతన ధర్మానికి మరియు జాతీయ అస్తిత్వానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఆధ్యాత్మికతను అపహాస్యం చేయడం ఆమె అహంకారానికి పరాకాష్ట అని ఆయన అభివర్ణించారు.

**బాధ్యత మరిచిన దేవాదాయ మంత్రి?**

హిందూ దేవాలయాలు, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ మంత్రి స్వయంగా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం నైతికంగా తప్పని బీజేపీ నేతలు వాదిస్తున్నారు. ఒక పక్క రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తుంటే, వాటిని విస్మరించి ప్రజల విశ్వాసాలపై దాడి చేయడం సరికాదని వారు హెచ్చరించారు.

**కాంగ్రెస్ వైఖరిపై విమర్శల విస్ఫోటనం**

ఈ వ్యాఖ్యలు కేవలం కొండా సురేఖ వ్యక్తిగతమైనవి కాదని, ఇది కాంగ్రెస్ పార్టీ యొక్క అసలు మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం మెజారిటీ ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవడం కాంగ్రెస్ నాయకులకు పరిపాటిగా మారిందని ఆయన విమర్శించారు.

**అభివృద్ధికి ఆటంకం - ఆధ్యాత్మికతకు దూరం**

కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి తోడ్పడుతుంటే, రాష్ట్ర మంత్రులు మాత్రం అభివృద్ధిపై చర్చను పక్కన పెట్టి, ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తిని హేళన చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూడటం దురదృష్టకరమని పేర్కొన్నారు.

**రాజకీయ ఊసరవెల్లి తత్వంపై సెటైర్లు**

పదే పదే పార్టీలు మారుతూ పదవుల కోసం పాకులాడే నేతలు, స్థిరమైన సిద్ధాంతం లేకుండా హిందూ సమాజాన్ని తక్కువ చేసి మాట్లాడటం వారి నైతిక పతనానికి సంకేతమని బీజేపీ నేతలు విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసాలే శాశ్వతమని వారు గుర్తు చేశారు.



**డిమాండ్లు, భవిష్యత్తు కార్యాచరణ**



మంత్రి కొండా సురేఖ తక్షణమే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధమని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

**ఆందోళనలో ఐక్యత: ప్రజా తీర్పు తప్పదు**

ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు, చుక్కపల్లి బాలాజీ సహా పలువురు ముఖ్య నేతలు పాల్గొని, హిందూ ధర్మ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని చాటారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి కానీ, విశ్వాసాలపై కాదని, ఈ ధోరణి మారకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని వారు ముక్తకంఠంతో హెచ్చరించారు.

## ఇల్లందులో ఘనంగా కౌన్సిలర్ పింగళి అనూహ్య నరేష్ జన్మదిన వేడుకలు

ఇల్లెందు ప్రతినిధి (జన సంఘర్షణ)

ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సభ్యురాలు, ఇల్లందు మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ పింగళి అనూహ్య నరేష్ పుట్టినరోజు సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు లాల్ సింగ్ పాల్గొన్నారు. మహిళా విభాగం నాయకులు కొక్కు సరిత, నూర్జహాన్, సుజాత, షాహిన్, పట్టణ నాయకులు బజార్ సత్యనారాయణ, సతీష్, సైదులు, మండల నాయకులు లక్ష్మీనారాయణ, పోషం, యువజన విభాగం నాయకులు రాజేష్, హరిప్రసాద్, రాజశేఖర్, మీర్జా భేగ్, చాంద్ పాషా, నిఖిల్, ప్రవీణ్, శంకర్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పింగళి అనూహ్య నరేష్ ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
గురువారం
07 మే 2026

# అక్రమంగా ఇసుక తరలిపోతుంటే పోలీసులు పట్టుకుని కేసు చేసినందుకు గంధపు నగేష్, గంధపు దత్తు కుటుంబంపై ఇసుక మాఫియా అనుచరుల దాడి

- **పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన గంధపునగేష్**

పోత్తంగల్/మే 6/(జన సంఘర్షణ)

చేసేది దొంగ దందా... ఈ దందా గురించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే అది నేరమట. తాము ఇష్టం వచ్చినప్పుడు, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తలించకపోతే , తమపై ఫిర్యాదు చేస్తారా? అంటూ గంధపు రాజు, ఆయన అనుచరుడు తో కలిసి అర్ధరాత్రి గంధపు నగేష్ ఇంటిపై, పదిమంది ఇసుక మాఫియా అనుచరులు దాడికి దిగి, రెండు నెలల బాలింత అని చూడకుండా ఆమెపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. గంధపు దత్తు , గంధపు నగేష్ పై గంధపు రాజు, పదిమంది వ్యక్తులకు పీకల వరకు మద్యం సేవించి గంధ నగేష్ ఇంటిపై దాడికి పాల్పడడానికి కారకుడు అయ్యాడు గంధపురాజు. నిజామాబాద్ జిల్లా పొతంగల్ గంధపు రాజు ఈయన ఒక ఇసుక మాఫియా కు నాయకుడు, నిన్నటి మొన్నటి వరకు ఇసుక క్వారీ కొనసాగించారు. ఇసుక క్వారీ నిర్వహణలో లోపాలు గుర్తించిన అధికారులు గంధపురాజు నిర్వహించే ఇసుక క్వారీ నీ నిలిపివేశారు., దీంతోపాటు గంధపు రాజు అనుచరుడు ఇలాంటి వేబిల్స్ లేకుండా దర్జాగా ఇసుక దందా కొనసాగిస్తుంటే గంధపు నగేష్ ఈ విషయంపై కోటగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది జీర్ణించుకోలేని గంధపు రాజు, ఈనెల 4న అర్ధరాత్రి గంధపు నగేష్ ఇంటిపై పదిమంది ఇసుక మాఫియా అనుచరులు దాడికి దిగారు. వచ్చిన మహిళలను సైతం విచకణ రహితంగా దాడికి పాల్పడ్డారు. ఒక సైనికుడు తో పాటు, మరో 9 మంది ఈ ఘటనలో పాల్గొన్నారు.







ఒకవైపు రెండు నెలల బాలింత అని చూడకుండా మహిళపై దాడికి పాల్పడ్డారు, గంధపు దత్తు, గంధపు నగేష్ కుటుంబాన్ని హత్య చేయడానికి అర్ధరాత్రి కుట్రకు దిగారు. పీకల వరకు మద్యం సేవించి పదిమంది గంధపు నగేష్ ఇంటిపై దాడికి పాల్పడుతున్న విషయాన్ని కోటగిరి పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు స్పందించలేకపోయారు, చివరికి 104 పెట్రోల్ వాహనానికి ఫిర్యాదు చేస్తే అప్పుడు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మహిళలపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, దాడులకు పాల్పడ్డారు, అంతేకాకుండా ఇంటి ముందు ఉందా కారణం రాళ్లతో కొట్టి ధ్వంసం చేశారు ఈ ఇసుక మాఫియా అనుచరులు. గత కొన్ని నెలలుగా గంధపు రాజు ఇసుక మాఫియా కు బాస్గా మారాడు. పోలీసులను, రెవెన్యూ అధికారులను తమ గుప్పెట్లు పెట్టుకొని ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా



అక్రమంగా ఇసుక తరలించుకుంటూ లక్షలు సంపాదిస్తున్నారు. రెండు టిప్పర్లు, ఒక జెసిబి తో మంజీరా నదిలో పడి ఇసుక దోపిడీ చేస్తే దానిని అడ్డుకున్నందుకు తమ ఇంటిపై వచ్చి దాడులకు పాల్పడ్డారని తమని హత్య చేయడానికి ప్రయత్నించాలని గంధం నాగేష్ కోటగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ కోటగిరి పోలీసులు సక్రమంగా స్పందించకపోవడంతో బుధవారం గంధపు నాగేష్, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గంధపు రాజు తన ఇసుక మాఫియాను రెచ్చగొట్టి తమపై చంపడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. గంధపు రాజు ఆయన అనుచరుల వల్ల తమ కుటుంబానికి ప్రాణాపాయం ఉందని తమకు గంధపు రాజ్యం నుంచి రక్షణ కల్పించాలంటూ గంధం నాగేష్ సి పి ,సాయి చైతన్యకు విజ్ఞప్తి చేశారు.

# దుమ్ముగూడెంలో 'మద్యం' ముఠా అరాచకం

- **వేలాది బెల్ట్ షాపులే సామ్రాజ్యంగా సాగుతున్న సిండికేట్ దందా!**

దుమ్ముగూడెం మే 06 (జన సంఘర్షణ)

దుమ్ముగూడెం మండలంలో మద్యం సిండికేట్ వ్యాపారులు చట్టాన్ని చుట్టచుట్టేసి, బహిరంగంగానే అక్రమ దందాను సాగిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు పొందిన మద్యం దుకాణాలను కేవలం 'బిల్డింగ్'లకే పరిమితం చేసి, వెయ్యికి పైగా బెల్ట్ షాపుల ద్వారా పల్లె పల్లెను మత్తులో ముంచుతున్నారు. "మేము ఎవరికైనా ఇచ్చుకుంటాం.. మా దందా ఆగదు" అంటూ సిండికేట్ సభ్యులు విసిరే సవాళ్లు, క్షేత్రస్థాయిలో ఎక్సైజ్ అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరిని చూస్తుంటే.. ఈ మాఫియా వెనుక బలమైన అదృశ్య హస్తాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్య మహిళలు, చిన్నపిల్లల భవిష్యత్తును బలిపీఠం ఎక్కిస్తూ సాగుతున్న ఈ అక్రమ మద్యం మాఫియాపై ఇప్పుడు హైదరాబాద్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు వెళ్లడం సంచలనంగా మారింది. దుమ్ముగూడెం మండలంలో మద్యం వ్యాపారుల ఆగడాలు హద్దులు దాటాయి. ప్రభుత్వం మూడు షాపులకు అనుమతి ఇస్తే, అందులో ఒకటి మాత్రమే పేరుకు నడుస్తోంది. మిగిలిన రెండు షాపులు కేవలం రికార్డుల కోసమే అన్నట్టుగా మారిపోయాయి. ముఖ్యంగా ఆర్లగూడెంలోని మద్యం షాపు గడప దాటి మద్యం బయటకు రావడం లేదు, ఎందుకంటే ఆ షాపు ఎప్పుడూ తాళం వేసే ఉంటుంది. అక్కడికి వచ్చే స్టాక్ అంతా చీకటి పడకముందే బెల్ట్ షాపులకు తరలిపోతోంది. "అంతా మా ఇష్టం.. మా వెనుక అండదండలు ఉన్నాయి" అన్నట్టుగా వ్యాపారులు ప్రవర్తించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే సవాలుగా మారింది.

**వెయ్యి బెల్ట్ షాపుల 'విషవలయం': చిద్రమవుతున్న పేదల బతుకులు**

ఒక మండలంలో సుమారు 1000 బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి వీధిలోనూ, ప్రతి కిరాణా కొట్టులోనూ మద్యం ఏరులై పారుతోంది. దీనివల్ల పల్లెల్లో శాంతి భద్రతలు క్షీణించడమే కాకుండా,




పేద కుటుంబాల్లో మహిళలు నరకయాతన అనుభవిస్తున్నారు. చిన్నపిల్లలు సైతం ఈ మత్తుకు బానిసలయ్యే ప్రమాదం పొంచి ఉంది. లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ 'లిక్కర్ మాఫియా' ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది.

**ఆర్లగూడెం షాపు: పేరుకే లైసెన్స్.. నడిచేదంతా 'షెడో' దందా**

ఆర్లగూడెంలోని మద్యం దుకాణం ఒక మిస్టరీగా మారింది. నిబంధనల ప్రకారం ప్రతిరోజూ నిర్ణీత సమయం వరకు షాపు తెరిచి ఉండాలి, కానీ ఇక్కడ సీన్ రివర్స్. ఈ షాపు కేవలం బెల్ట్ షాపులకు స్టాక్ పంపే ఒక గోదాముగా మాత్రమే ఉపయోగపడుతోంది. అసలు షాపులో సామాన్య వినియోగదారుడికి మద్యం దొరకదు, కానీ బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ బ్రాండ్ అడిగినా అధిక ధరలకు అందుబాటులో ఉంటుంది. ఈ అక్రమ చైన్ సిస్టమ్‌ను ఛేదించాల్సిన అధికారులు మాత్రం కళ్లున్నా చూడలేని స్థితిలో ఉన్నారు.

**అధికారుల 'ప్రేక్షక పాత్ర': మామూళ్ల మత్తులో ఎక్సైజ్ విభాగం?**

మండలంలో ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా, ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకేమీ తెలియనట్టు మిన్నకుండిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. స్థానిక ప్రజలు పలుమార్లు సమాచారం అందించినా, ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యం. తనిఖీల పేరుతో హడావిడి చేయడం తప్ప, సిండికేట్ గుట్టును రట్టు చేయడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల మౌనం.. మద్యం వ్యాపారులకు వరంగా మారింది.

**విజిలెన్స్ గుమ్మం తొక్కిన ఫిర్యాదులు: ఆధారాలతో సహా వేట**

దుమ్ముగూడెం మద్యం మాఫియా అరాచకాలు భరించలేక, బాధ్యతాయుతమైన పౌరులు ఇప్పుడు జిల్లా ఎక్సైజ్ అధికారులతో పాటు హైదరాబాద్ విజిలెన్స్ అధికారులను ఆశ్రయించారు. కేవలం ఆరోపణలు మాత్రమే కాకుండా, మద్యం తరలిస్తున్న వాహనాలు, మూతపడిన షాపులు, బెల్ట్ షాపుల వివరాలతో కూడిన పక్కా ఆధారాలను సమర్పించారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుంటేనే గానీ ఈ అక్రమ సిండికేట్ కోటలు బద్దలు కావని బాధితులు భావిస్తున్నారు.

**వ్యవస్థ ప్రక్షాళన ఎప్పుడు? పల్లెల గోస తీరేది ఎన్నడు?**

రాజకీయ బలం, ధన బలంతో సాగుతున్న ఈ అక్రమ మద్యం దందాను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అనుమతులు పొందిన షాపులు నిబంధనల ప్రకారం నడుస్తున్నాయా లేదా? అసలు బెల్ట్ షాపులకు స్టాక్ ఎలా వెళ్తోంది? అనే అంశాలపై లోతైన విచారణ జరగాలి. దుమ్ముగూడెం మండలాన్ని ఈ మద్యం విషవలయం నుంచి కాపాడాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్లు వినిపిస్తున్నాయి. విజిలెన్స్ విచారణలోనైనా నిజాలు బయటకు వస్తాయో లేదో వేచి చూడాలి.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

రామకుప్పం మే 6 (జన సంఘర్షణ)

రామకుప్పం మండలం బల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి నందు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బుధవారం ఘనంగా సన్మానించారు 2025.. 2026 సంవత్సరం నందు పదవ తరగతి పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల పాఠశాల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు సన్మానం పొందిన వారిలో అంబా రాసన్ 600 గాను 557 మార్కులు సురేఖ 545 మార్కులు బిందు శ్రీ 495 మార్కులు సాధించడంతో వారికి సన్మానించి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఇందుకు కారణమైన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ స్థానిక నేతలు పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు సన్మానం



బోధన్: మే 06 జన సంఘర్షణ

బోధన్ మార్కెట్ కమిటీ ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమములో ఉత్తమ రైతులకు సన్మానం మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ చీల శంకర్ మాట్లాడుతూ... రైతులు ఆదర్శంగా ఉండాలని యురియ అధిక మొత్తంలో వాడకుండా పంటదిబడే తీసుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక రైతు కార్యక్రమంలో భాగంగా నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడి పొందిన రైతులకు బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్నా ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఇదేమి కక్కుర్తి భాస్కరా..!

- **రూ.7 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బోధన్ ఎస్సై**
- **ఆయన ఓ ఎస్సై నెలవారీ వేతనం రూ.లక్షకు పైమాటే. ఇది చాలదంటూ రూ.7 వేల కోసం కక్కుర్తి పడ్డాడు. చివరికి ఏసీబీకి చిక్కాడు. తప్పు చేసిన వారిని కటకటాల్లో వేయాల్సిన అతగాడే.. చివరికి జైలు పాలయ్యాడు. ఈ ఘటన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బోధన్ పట్టణంలో పోలీస్ శాఖలో తీవ్రంగా చర్చనీయాంశంగా మారింది.**

బోధన్ : మే 06 జన సంఘర్షణ

బోధన్ టౌన్ ఎస్సై భాస్కరాచారి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయకుండా ఉండడానికి ఎస్సై రూ.10 వేలు డిమాండ్ చేశాడు. అనంతరం బాధితుడితో రూ.7. వేలకు ఒప్పందం కుదురుకున్నాడు. సదరు బాధితుడి బంధువు ఈ విషయమై ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. తీరా.. స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదుడారు. బుధవారం ఉదయం లంచం ఇస్తుండగా ఏసీబీ అధికా రులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో సోదాలు చేశారు. కేసు నమోదు చేసి ఎస్సైని అదుపులోకి తీసుకున్నారు.




నిందితుడిని నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ అధికారి తెలిపారు.

**గతంలో పలువురు ఎస్సైలు**

ఉమ్మడి జిల్లాలో గతంలో పలువురు ఎస్సైలు ఏసీబీకి చిక్కారు. 2024 నవంబర్లో.. ఓ కేసులో స్టేషన్ బెయిల్ కోసం రూ.20వేలు లంచం తీసుకుంటూ వర్ని ఎస్సై కృష్ణకుమార్ అడ్డంగా దొరికిపోయాడు. 2024 నవంబర్ లో లింగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. 2026 ఏప్రిల్ నెల లో బిచ్కుంద సీఐ సత్యనారాయణ ఏసీబీ అధికారులకు దొరికాడు. కాగా... ఎస్సై భాస్కరా చారి నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలుచోట్ల పనిచేశారు. ముప్కాల్లో అనంతరం నగరంలోని మూడో టౌన్లో విధులు నిర్వర్తించారు. అనంతరం బదిలీపై వేరే జిల్లాకు వెళ్లారు. తాజాగా బదిలీపై కమిషనరేట్‌కు వచ్చి.. బోధన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా ఉన్నారు. అయితే ఆది నుంచి ఆయన ఎక్కడ పనిచేసినా అవినీతి ఆరోపణలు బలంగా వినిపించాయి.

**వరుస దాడులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ దూకుడు పెంచింది. ఉమ్మడి జిల్లాలోనూ దాడులు కొనసాగిస్తోంది. దీంతో అవినీతి అధికారులు ఏసీబీకి చిక్కుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీవో ఆఫీసుల్లో ఇటీవల సోదాలు చేశారు. గతంలో ఆర్టీవో చెకోపోస్టులపై దాడులు చేశారు. అనంతరం ప్రభుత్వం వాటిని ఎత్తేసింది. ఇటీవల కామారెడ్డి మున్సిపల్ కార్యా లయంలో అధికారులు సోదాలు చేశారు. ఏసీబీ దూకుడు పెంచడంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఒకవైపు కొందరు. అధికారులు భయపడుతుండగా.. మరికొందరు. విచ్చలవిడిగా లంచాలు తీసుకుంటూ పాల్పడుతూ ఏసీబీకి పట్టుబడుతుండడం గమనార్హం.

# ఆలాత్తూరు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మే 6 (జన సంఘర్షణ):



కార్వేటి నగరం మండలం ఆలాత్తూరు పంచాయతీలో రోడ్డు నుంచి మండపం వరకు దాదాపు 6 రూపాయలు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజను ఎంపీపీ లతా బాలాజీ ప్రారంభించారు. గాజంకి పంచాయతీలోని అమ్మోరు గుంట గ్రామంలో వాటర్ ట్యాంక్ మూడు లక్షలతో నిర్మించిన ప్రారంభించారు. గాజంకిలోని అనారోగ్యానికి గురైన నరసింహారెడ్డిని పరామర్శించడం జరిగినది. హెచ్ డబ్ల్యు లో గత వారంలో మరణించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కృష్ణయ్య అమ్మ కర్మ క్రియలకు హాజరవడం జరిగినది.

# వరంగల్లో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సులో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

**పిర్జాదిగూడ :**



భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వరంగల్లో రైతు సంగ్రామ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, జావీద్ ఖాన్, పింగళి జోగిరెడ్డి, ఆకుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.సదస్సులో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో ఉన్న స్థిరత్వం ప్రస్తుతం కనిపించడం లేదని విమర్శించారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, రైతు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాట కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు నిర్ణయించారు.

# ఘనంగా విలేకరి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

**ప్రజా వారధి**




తెలంగాణా వాణి విలేకరి నగేష్ జన్మదిన వేడుకలుజహీరాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం,రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టెంపల్లి బాలరాజ్ , జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగేష్ జర్నలిజం రంగంలో నిజాయితీగా, నిష్పక్షపాతంగా పనిచేస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని కొనియాడారు. సమాజానికి విలువైన సేవలు అందిస్తున్న ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బండారి భారతమ్మ దశదిన కర్మలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ :**



ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ నానమ్మ బండారి భారతమ్మ దశదిన కర్మ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా వెస్ట్రన్ బ్లిస్ ప్రాంతంలో మెహర్బాబా అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. సుమారు రూ.46 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ యూజీడీ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు ఈ యూజీడీ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కాలుష్య సమస్యలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రాంత అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి నవీన్ గౌడ్, కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

**- ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన..**

**- ప్రత్యుత్తరం రాసిన రైల్వే మంత్రి వైష్ణవ్**

**కొత్తగూడెం :**

భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి,

# తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరీ విజయవంతం చేయండి

**-అంబటి శ్రీనివాస్ తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**హనుమకొండ :**

ప్రజలందరి ఉమ్మడి పోరాట వల్ల అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తెరాస / బారాస ఉద్యమ ఆకాంక్ష ల సాధన అడుగులు వెయ్యక పోగ నియంతృత్వ పాలన సాగింది కాంట్రాక్టర్లు కమీషన్లు నోట్లు ఓట్లు సీట్లు కేంద్రంగా పలనా సాగింది కేసీఆర్ పాలనలో జరిగిన అప్రజా శ్రామిక చర్యలను నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ జన సమితి కీలకపాత్ర పోషిస్తుంది నిరుద్యోగం బీసీ రిజర్వేషన్ల పెంపు విద్యా వైద్యం ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక అంశాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తుంది ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా సాగుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆ పార్టీకి మద్దతు ఇచ్చి గెలుపులో భాగం అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఆ వైపుగా కృషి చేయడం లేదు ఈ పరిస్థితిలో తెలంగాణ




ఉద్యమ ఆకాంక్షల సాధన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ మొదలగు వాటిపై విస్తృత చర్యలు నిర్వహిస్తూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ప్రజలను సంఘటితం చేస్తూ టీజేఎస్ ముందుకు సాగుతుంది ఈ ప్రయాణంలో భాగంగా గతాన్ని సమక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12వ తారీకు న హైదరాబాద్ ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీని విజయవంతం చేయవలసిందిగా మనవి సామాజిక ప్రజాస్వామిక లౌకిక తెలంగాణ సాధనకు ఉద్యమిద్దం రండి కదలి రండి అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్ ప్లీనరీ వాల్ పోస్టర్ను ఆవిష్కరిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావీద్, రాష్ట్ర నాయకులు బోన గాని రవీందర్, చిర్ర శ్రవణ్ కుమార్, మహమ్మద్ సందాని, సాంబరాతి మల్లేశం, రాధా, కిషన్, వెలిశాల రాజేష్, శివకుమార్, విద్యార్థి నాయకుడు తరుణ్, తదితరులు

# ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తాటి

**చంద్రుగొండ**

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం లోనీ నూతనంగా నిర్మించబడ్డ ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు అందాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల బి ఆర్ ఎస్ నాయకులు మాజి వైస్ ఎం పి పి నరుకుల్ల



సత్యనారాయణ, మద్దుకూరు సర్పంచ్ కొడెం క్రిష్ణవేణి, గుంపెన సొసైటి వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రైతు సమన్వయ సమితి మాజి మండల అధ్యక్షులు ఉద్యమ నాయకులు గాదె



లింగయ్య, దామర చర్ల వైస్ సర్పంచ్ సంగొండి రాఘవులు, వంకాయలపాటి బాబురావు, చిన్నం రామకృష్ణ, పెద్దారపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు .


# మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మంత్రి పొంగలేటి

**అన్నపురెడ్డిపల్లి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి శ్రీశ్రీశ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం వైభవంగా జరిగిన మహా కుంభాభిషేక మహోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ, అర్చకుల చేతుల మీదుగా అభిషేకాలు, హోమాలు భక్తుల హృదయాలను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో మునిగి పోయింది. చినజీయర్ స్వామి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహో



త్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కుంభాభిషేకం అనంతరం మంత్రి తీర్థప్రసా దాలు స్వీకరించి, స్వామివారి కృపతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కలెక్టర్, నీటిపారుదల అభివృద్ధి సంస్థ (TGIDC) చైర్మన్ మువ్వ విజయ్ బాబు, డిసిసి అధ్యక్షులు దేవీ ప్రసన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సహకార సంఘం అందించు సేవలపై అవగాహన సదస్సు

**అన్నపురెడ్డిపల్లి :**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుంపెన సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు సంక్షేమ అవగాహన సదస్సు లో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో అన్నపురెడ్డిపల్లి రైతు వేదిక నందు రైతులకు బ్యాంకింగ్ సహకార సంఘం అందించు సేవలు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావు, చల్లా రాంబాబు, బోయినపల్లి గోపీనాథ్, జంగాల ఉమా మహేశ్వరరావు, పెద్ద గౌండ్ల పుల్లారావు, పరస మాధవరావు, డి సి సి బి చంద్రుగొండ మేనేజర్ ప్రశన్న ప్రియ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి,



తెలంగాణ గ్రామీణ బ్యాంకు పెద్దిరెడ్డిగూడెం బ్రాంచ్ మేనేజర్ కె జీవన్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అన్నపురెడ్డిపల్లి బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి జి.అనూష, అన్నపురెడ్డిపల్లి డి సి సి



బి బ్రాంచ్ నుంచి మజీద్, సంఘ సెక్రటరీ కె శ్రీనివాస్ రావు , మానిటరింగ్ ఆఫీసర్ బి ఆనందం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తుంగారం సర్పంచ్ ప్రవీణ్ ప్రకాష్

**చంద్రుగొండ :**

చంద్రుగొండ మండలం తుంగారం గ్రామ పంచాయతీ తుంగారం గ్రామ నివాసి కడియాల వీరయ్య-యశోద దంపతుల కుమారుడు నరేష్ - ధనుశ్రీ ల వివాహశీ జూలూరుపాడు వెల్లంకి గార్డెన్ హాల్ నందు వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించిన సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ వున్నం నాగరాజు, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వర్ రావు, కేలోత్ శ్రీను, బార్మావత్ హర్సింగ్, కోట డీలర్ గుగులోత్ కృష్ణ, కడియాల హుస్సేన్, రామారావు, వేల్పుల వీరయ్య, బదావత్ చిన్న, జర్పుల చందర్, బార్మావత్ హరి ప్రసాద్, బానోత్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతున్నారు

**-సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్ .బోస్**



**ఉప్పల్ :**
భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డీజిల్ పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ లిఈసీఐఎల్ క్రాస్ రోడ్స్ లో నిరసన నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్ .బోస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అనేక తప్పుడు వాగ్దానాలు చేస్తూ గ్యాస్ సిలిండర్ పెట్రోల్ ధరలు పెంచబోమని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలు అయిపోయిన వెంటనే కమర్షియల్ సిలిండర్ ధరలను ఎన్నడు లేని విధంగా 993 రూపాయలు పెంచడమే కాకుండా గత ఆరు నెలల కాలంలో ఆరుసార్లు పెంచడం జరిగింది.ఉద్యోగాలు లేక చిన్నచిన్న టీ స్టాల్,టిఫిన్ సెంటర్,హోటల్ లు నడుపుకుంటున్న నిరుద్యోగ యువత పై సిలిండర్ల ధరల ప్రభావము తీవ్రంగా పడింది. అనేక టీ స్టాళ్ళు టిఫిన్ సెంటర్లు మూతపడ్డాయి, ఆయా కుటుంబాలు రోడ్ల పడ్డాయి.హోటల్స్ రెస్టారెంట్లలో సిలిండర్ ధర పెరగడం మూలంగా ఆహార పదార్థాల రేట్లను పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పరోక్షంగా ప్రజలపై పన్ను వేయడమే కాకుండా దోచుకోవడమే అని అన్నారు.అలాగే పెట్రోల్ బంకులలో డీజిల్ పెట్రోల్ కోసం వాహనాలు పెద్ద ఎత్తున క్యూలో నిల్చున్నాయి ఎక్కడ చూసినా బంకులు నో స్టాక్ బోర్డు లు కనిపిస్తున్న కూడా అలాంటిది ఏమి లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పటం ప్రజలను మోసం చేయడమే అని అన్నారు.పెట్రోల్ డీజిల్ ధరలు మరింతగా పెంచాలని ఆయిల్ సంస్థలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పై ప్రతిపాదనలు పెట్టి ఒత్తిడి చేస్తున్న పరిస్థితిని నెలకొన్నది. కార్పొరేట్ ప్రయోజనాల కోసం దోపిడి వర్గాలకు మరింత లాభాలు చేకూర్చే విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది.పెట్రోల్ డీజిల్ రేట్లు మరింత పెరిగితే అది సామాన్యులపై ప్రభావమే కాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయి. పేద ప్రజలు ,మధ్యతరగతి వర్గాలు కుటుంబం గడుపుకోలేని పరిస్థితికి నెట్టబడతారు.ధరలు పెరగడానికి యుద్ధమే కారణమని చెప్తున్న నరేంద్ర మోడీ సర్కార్ యుద్ధం ఎవరి కోసం జరుగుతుంది ఎందుకు ట్రంప్ సర్కారుకు బానిసగా వ్యవహరిస్తుందో ప్రజానీకానికి సమాధానం చెప్పాలని అన్నారు.కొన్ని సంవత్సరాలుగా ఇరాన్ తో భారతదేశం సంబంధాలను కలిగి ఉన్నది. వాటిని ధిక్కరిస్తూ అమెరికా ట్రంప్ సర్కార్ కి మోడీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారింది. ప్రపంచంలోనే ఆయిల్ ఉత్పత్తి చేస్తున్న దేశాలపైన ట్రంప్ ఆధిపత్యం చెలాయిస్తూ తన ఆధీనంలోకి తీసుకోవడానికి పన్నుతున్న కుట్రలో భాగమే ఈ యుద్ధం.భారతదేశ పాలకవర్గాలు మన దేశానికి జరుగుతున్న నష్టాన్ని ఇప్పటికైనా గుర్తించి అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసుకోవాలని అదేవిధంగా ఇరాన్ తో మంచి సంబంధాలు పెంపొందించుకొని ఆయిల్ సరఫరాకు ఏ రకమైన ఆటంకం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన విదేశాంగ విధానంపై ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు, టి. సత్య ప్రసాద్, కే ధర్మేంద్ర, సిపిఐ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు నారా నరసింహ, మేడ్చల్ జిల్లా ఏఐవైఎఫ్ ఎం. శేఖర్ సిపిఐ నాయకులు గంధమల్ల మహేష్, ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమితి నాయకులు హర్ష, సురేష్ గుప్తా, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీజీపీ ఆనంద్కు శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ :**



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ను హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్లో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న స్టోన్ వాటర్ డ్రైనేజ్ పనులకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి, వెంటనే పనులు ప్రారంభించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వాలని డీజీపీని ఎమ్మెల్యే కోరారు.ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రాంతాల్లో వరద నీటి నిల్వ సమస్యలు తగ్గి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

- పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ
- కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత

**కోరుట్ల :**





పారిశుద్ధ్య కార్మికులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత సూచించారు. పారిశుద్ధ కార్మికులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను, కాటన్ తువ్వాలలను బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తో కలిసి ఆమె పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ..**

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పని చేసే సమయంలో తరచూ నీరు తాగడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం, మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం, అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మున్సిపల్ సిబ్బంది వారి శుద్ధ కార్మికులు పాల్గొన్నారు..

# చరణ్ కౌశిక్ యాదవ్‌కు రాష్ట్ర స్థాయి పదవి

**మాడుగులపల్లి మండల వ్యాప్తంగా మిన్నంటిన సంబరాలు**

**దాచారం వాస్తవ్యుడికి గౌరవం దక్కడంపై గ్రామగ్రామాన హర్షాతిరేకాలు**




**ప్రజావారధి :**
తెలంగాణ రాష్ట్ర లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా మాడుగులపల్లి మండల పరిధిలోని దాచారం గ్రామ వాస్తవ్యులు చరణ్ కౌశిక్ యాదవ్ నియామకం కావడంతో మండలంలోని గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి, పిసిసి (రాజజ) చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితాలో చరణ్ కౌశిక్ యాదవ్‌కు అవకాశం దక్కడంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,తమ ప్రాంతానికి చెందిన నాయకుడికి రాష్ట్ర స్థాయి గుర్తింపు దక్కడంతో మాడుగులపల్లి మండలం ప్రాధాన్యత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు ఆయన స్వగ్రామమైన దాచారం తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు డప్పు చప్పుళ్లతో ఊరూరా సంబరాలు నిర్వహించి తమ సంతోషాన్ని చాటుకున్నారు,సామాన్య కార్యకర్తగా ఉంటూ పార్టీ పట్ల విధేయతతో పనిచేసిన చరణ్ కౌశిక్ యాదవ్‌ను గుర్తించి, లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ పదవిని కట్టబెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ అధిష్టానానికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ గౌరవం ఆయన వ్యక్తిత్వానికి కష్టానికి దక్కిన ఫలితమని వారు కొనియాడారు,ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**

**హనుమకొండలో సిపిఐ శిక్షణా శిబిరం**

**హనుమకొండ :**
అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు.హనుమకొండలో సిపిఐ కార్యకర్తల శిక్షణా శిబిరం బుధవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు, ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని, అయినా పాలకులు పేదల అభివృద్ధిని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు. ఒకే దేశంలో ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చిన ప్రజల మధ్య రోజూవారి ఆదాయం వ్యత్యాసం వేల రెట్లు ఎక్కువగా ఉందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ఈ క్రమంలో దేశంలోని భూర్జువా రాజకీయ పార్టీలు కులం, మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తూ దోపిడీ పై తిరుగుబాటు చేయకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఈ తరుణంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు. కేంద్రంలో గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, తిరిగి మరోసారి వారి అండతోనే అధికారంలోకి వచ్చి వారి మేలుకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమని, గడిచిన లోక్ సభ



ఎన్నికలలో దేశ ప్రజలు మోడీ కి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు.తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకున్నా కేంద్ర ప్రభుత్వానికి భజన చేస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా శిబిర కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, నాయకులు ఏదునూరి వెంకట్రాజం , కర్రె లక్ష్మణ్, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం...

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు....**

**సుజాతనగర్ :**
ప్రజా పాలనా,ప్రగతి ప్రణాళిక-రైతు వారోత్సవంలో భాగంగా సుజాతనగర్ రైతు వేదికలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహనా సమావేశంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు, సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావుతో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ ఋణాలు తీసుకుని,వ్యవసాయం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకలు పెంపకానికి ప్రభుత్వం ఋణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. రైతు బంధు, రైతు



భీమా రైతులకు రక్షణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను వివరిస్తు ఏఏ పంటలకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్ డిమాండ్ ఉందో క్లుప్తంగా రైతులకు వివరించారు .ప్రభుత్వంతో పాటుగా వ్యవసాయ అధికారులు రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారి సలహాలు సూచనలు తీసుకుని అధిక దిగుబడి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, సుజాతనగర్ తాహసిల్దార్ కృష్ణ ప్రసాద్, సుజాతనగర్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నర్మద, కార్పొరేటర్లు చింతలపూడి శ్రావణి దంపతులు, బానోత్ అనిత దంపతులు, సింగభూపాలెం సర్పంచ్ కిన్నెర వెంకన్న,కొత్తఅంజనాపురం సర్పంచ్ వజ్జా రామారావు,బేతంపూడి సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్,సొసైటీ డైరెక్టర్లు రామచందర్,విజయలక్ష్మి, పోటు వెంకటేశ్వరరావు,సీఈఓ రమణారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ కంచర్ల కామేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య,వడుగు శ్రీను, వడుగు. నరసింహారావు,కొమారి రవీందర్, సీపియం పార్టీ నాయకులు వీర్ల రమేష్,శ్రీను, పుల్లారావు,ఆదర్శ రైతులు నంబూరి శేఖర్,శ్రీను యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కోటేష్ ,చేతుల మహేష్ సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గుండేటి జయకృష్ణ...

**రైతులకు మరిన్ని సేవలందిస్తామని జయకృష్ణ వెల్లడి..**

**జయకృష్ణకు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున శుభాకాంక్షలు**



**సైదాపూర్. :**
ఎల్లంపల్లి,గుజ్జులపల్లి,రాములపల్లి గ్రామాల సింగిల్ విండో డైరెక్టర్ గా ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది గుండేటి జయకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతల స్వీకరణ అనంతరం జయకృష్ణ మాట్లాడుతూ గత పాలకవర్గ సభ్యులే మళ్లీ బాధ్యతలు చేపట్టాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో చైర్మన్ తోపాటు డైరెక్టర్ గా తాను కూడా బాధ్యతలు స్వీకరించినట్లు చెప్పారు.రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం సభ్యులతో కలిసి పని చేస్తానని చెప్పారు.తమకు మరోసారి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని జయకృష్ణ వివరించారు.డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున శు

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co